ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజా ప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :286 సోమవారం ఆగష్టు 10 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# అక్రమ వసూళ్లకు అడ్డగా మారిన

# హైదరాబాద్ సికింద్రాబాద్ రవాణా శాఖ కార్యాలయం




**హైదరాబాద్ సికింద్రాబాద్ (ఆర్టీఏ నార్త్ జోన్ )తెలంగాణ రవాణా శాఖలో అవినీతి 'కోడ్' భాష! సామాన్యుడి రక్తం పీల్చుతున్న వసూళ్ల దందా!హైదరాబాద్ సికింద్రాబాద్ రవాణా శాఖ కార్యాలయం నేడు అవినీతికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. సామాన్యుల నుండి డబ్బులు గుంజుతూ, ఇక్కడ ప్రతి పనికి ఒక రేటు అంటూ అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిపోయింది :! ఈ కార్యాలయంలో అధికారులకు, సిబ్బందికి చట్టాల కంటే 'కోడ్' భాష, 'సంఖ్యలు' మాత్రమే ముఖ్యం. 'ఫైల్‌కు పై కోడ్' పేరుతో సాగుతున్న ఈ అక్రమ దందా, సామాన్యుడి నరనరాన డబ్బులు గుంజుతూ, ప్రజలను నిస్సహాయ స్థితిలోకి నెట్టేస్తోంది.**

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం హైదరాబాద్ సికింద్రాబాద్ (ఆర్టిఏ నార్త్ జోన్ ) రవాణా శాఖ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగాకోడ్' భాషలో అవినీతికి కురార్పణ! సికింద్రాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో దరఖాస్తుదారుల పత్రాలను ముందుగా చూడరు, దానికి బదులుగా దరఖాస్తు వెనకాల ఉన్న సంఖ్యను మాత్రమే చూస్తారు.?ఈ 'కోడ్' భాషలోనే కార్యాలయంలోని అధికారులు, బ్రోకర్లు మాట్లాడుకుంటారు. ప్రతి ఫైల్‌కు ఒక ప్రత్యేకమైన 'కోడ్' వేస్తారు. ఈ కోడ్ సంఖ్యను బట్టి ఫైల్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.?వారి భాషలో సరైన 'కోడ్' ఉంటేనే పని చకచకా పూర్తవుతుంది. 'కోడ్' తప్పు అయితే ఎన్ని రోజులు తిరిగినా, ఎంత మంది చెప్పినా పని పూర్తవదు.!ఆ రవాణా శాఖ కార్యాలయంలో ఒక 'కోడ్‌కు' ఉన్న విలువ మనుషులకు, వారి అవసరాలకు లేకపోవడం దారుణం.!అక్కడ దళారులను, బ్రోకర్లను కలిసి అమ్యామ్యాలు మాట్లాడుకుని, 'కోడ్' వేస్తేనే ఇక్కడ కార్యాలయంలో పని పూర్తవుతోంది.?ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్రాలన్నీ సక్రమంగా ఉన్నా కూడా పని జరగదు.!అవినీతి ఇక్కడ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతోంది. అధికారుల కనుసన్నల్లోనే వసూళ్ల దందా నడుస్తోంది **దళారుల వ్యవహారం: అధికారులు కళ్ళు మూసుకున్నారా?**రవాణా శాఖ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు ఉంటుంది. ఒక్కో పనికి ఒక్కో అధికారిని కలవాల్సి ఉంటుంది.!సాక్షాత్తు కౌంటర్‌లోని అధికారి కూడా దరఖాస్తు వెనుక వైపు 'మీ బ్రోకర్ ఎవరు, అతని పేరు కోడ్ రూపంలో రాయమని' అడుగుతారు. ఒకవేళ దరఖాస్తుదారుడు నేరుగా వచ్చామని చెప్తే, దరఖాస్తు ఏదో ఒక కారణంతో పక్కకు వెళ్ళిపోతుంది.!కింది స్థాయి ఉద్యోగులను గాడిలో పెట్టాల్సిన అధికారులే అవినీతికి పాల్పడితే, సిబ్బంది సరైన మార్గంలో ఎలా నడుస్తారు? అందుకే జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయంలో ఆర్టీఏ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అవినీతికి అడ్డాలుగా మార్చేశారు వాహనదారులు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్లు, పాత వాహనాలకు నంబర్లు వంటి ఏ పనులు చేయించుకోవాలన్నా నేరుగా ఆర్టీఏ కార్యాలయంలోకి వెళితే పనులు కావడం లేదు. డ్రైవింగ్ సరిగ్గా రాకపోయినా, వాహనాలు ఉండి



లైసెన్సులు లేకపోయినా, దళారుల వద్దకు పోయి వారు చెప్పిన 'ఫీజులు' చెల్లిస్తే పనులు అయిపోతాయి. ఈ తంతు మొత్తం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందన్న ఆ ం ో ఎ ్ ణ ల ు వెల్లువెత్తుతున్నాయి. **పాతుకుపోయిన అక్రమ వసూళ్లు: అధికారులకు వాటాలు!**రవాణా శాఖ కార్యాలయంలో అవినీతికి అలవాటుపడ్డ రవాణా శాఖ అధికారుల అక్రమ ఆదాయం రోజుకు కొన్ని లక్షల్లో పైమాటే అని ఆరోపణలు వినిపిస్తున్నాయి.!కార్యాలయ పరిసరాల్లోని ఏజెంట్ల ద్వారా పనులు చక్కబెడుతున్న అధికారులు, వారి స్థాయిని బట్టి వాటాలు పంచుకుంటున్నట్లు సమాచారం. కొన్నేళ్లుగా ఈ లంచాల వ్యవహారం అటెండర్ నుండి అధికారి వరకు యథేచ్ఛగా సాగుతోందనేది బ వి ా ర ం గ








రహస్యం. అయినప్పటికీ, అధికారుల అక్రమ దందాపై శాఖాపరంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్హం. రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న కొంత మంది ఉద్యోగులు కొన్ని ఏళ్లుగా ఇక్కడే పని చేస్తూ పాతుకుపోయారు. డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కూడా వీరు చెప్పింది ఫైనల్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. బాస్‌లు కూడా కింది స్థాయి ఉద్యోగులతో చేతులు కలపడంతో ఈ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది. **అడిగినంత ఇవ్వాల్సిందే! వాహనదారులపై అదనపు భారం !**రవాణా శాఖలో వాహనదారులకు లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ వంటి కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ, ఏజెంట్ల ద్వారా వెళ్తేనే ఎలాంటి పనైనా వెంటనే పూర్తయ్యే అవకాశం ఉంది. ఇందు కోసం ఏజెంట్ అడిగినంత ముట్టజెప్పాల్సిందే. వీటికి తోడు వాహనాల ఫిట్‌నెస్‌లు, పేర్ల మార్పిడిలకు కూడా అదనంగా గుంజుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇసుక, గ్రానైట్ రవాణా చేసే లారీలు పెద్ద సంఖ్యలో తిరుగుతున్నాయి. **ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్నందున రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.** వీటిని నివారించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించాలి. కానీ, లారీ యాజమానుల నుంచి నెలవారీ మామూళ్లు వసూళ్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లాలో ఉన్న కొంత మంది అధికారులకు, ప్రజాప్రతినిధులకు నెలవారీగా మామూళ్లు ముట్టజెప్పుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కలెక్టర్, అవినీతి నిరోధక శాఖ దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది! ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి, ఏసీబీ, విజిలెన్స్ అధికారులు రవాణా శాఖ అక్రమ వసూళ్ల పరంపరపై దృష్టి సారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సికింద్రాబాద్ ప్రజలు కోరుతున్నారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్న ఈ అవినీతి వ్యవస్థపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :286 సోమవారం ఆగష్టు 10 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# మరుగున పడుతున్న చేతివృత్తులు

- ఉపాధికి ఒకప్పుడు ఆధారం
- యంత్రాల పోటీలో వెనుకబడిన కళలు
- తరతరాల వారసత్వానికి ముప్పు
- పరిరక్షణకు సమష్టి కృషి అవసరం



ఆగస్టు 09 (మనప్రజాప్రతినిధి): భారతీయ సమాజ నిర్మాణంలో చేతివృత్తులకు విశిష్ట స్థానం ఉంది. కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చేనేత కార్మికులు, బుట్టల అల్లేవారు, స్వర్ణకారులు, కంసాలీలు వంటి అనేక వర్గాలు తమ సంప్రదాయ వృత్తులతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదిగా నిలిచాయి. ఒకప్పుడు ప్రతి గ్రామం స్వయం సమృద్ధిగా ఉండటానికి ఈ వృత్తిదారులే ప్రధాన కారణం. ప్రజల రోజువారీ అవసరాల నుంచి వ్యవసాయ పనిముట్ల వరకు అన్నింటినీ వారు అందించేవారు. అయితే కాలక్రమేణా పరిస్థితులు మారడంతో ఈ చేతివృత్తులు క్రమంగా మరుగున పడుతున్నాయి. సాంకేతిక అభివృద్ధి, యాంత్రీకరణ, భారీ ఉత్పత్తి విధానాలు చేతివృత్తులపై తీవ్ర ప్రభావం చూపాయి. యంత్రాలతో తక్కువ సమయంలో అధిక ఉత్పత్తి సాధ్యమవుతుండటంతో సంప్రదాయ కళాకారులు పోటీని తట్టుకోలేక పోతున్నారు. కర్మాగారాల్లో తయారయ్యే వస్తువులు తక్కువ ధరలకు అందుబాటులోకి రావడం కూడా వారి ఉపాధిని దెబ్బతీసింది. ఫలితంగా అనేక కుటుంబాలు తమ పూర్వీకుల వృత్తులను విడిచిపెట్టి ఇతర పనుల వైపు మళ్లాల్సి వస్తోంది. చేనేత రంగం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా చెప్పవచ్చు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న ఈ రంగం నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ముడి పదార్థాల ధరలు పెరగడం, మార్కెట్‌లో పోటీ అధికమవడం, మధ్యవర్తుల ఆధిపత్యం వంటి కారణాల వల్ల చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. సంప్రదాయ నైపుణ్యంతో తయారయ్యే వస్త్రాలకు తగిన ప్రోత్సాహం లేకపోవడం కూడా పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. కుమ్మరి వృత్తి పరిస్థితి కూడా అంతే ఆందోళనకరంగా ఉంది. మట్టి పాత్రలు, కుండలు, గృహోపకరణాలకు ఒకప్పుడు మంచి డిమాండ్ ఉండేది. ఇప్పుడు వాటి స్థానంలో ప్లాస్టిక్, ఉక్కు, ఇతర ఆధునిక వస్తువులు వచ్చాయి. పర్యావరణానికి మేలు చేసే మట్టి ఉత్పత్తుల వినియోగం తగ్గిపోవడంతో ఈ వృత్తిపై ఆధారపడిన కుటుంబాల ఆదాయం క్షీణిస్తోంది. ఇదే పరిస్థితి అనేక ఇతర చేతివృత్తులలో కూడా కనిపిస్తోంది. చేతివృత్తులు కేవలం ఉపాధి మార్గాలు మాత్రమే

2


## కూకట్‌పల్లిలో ఘనంగా బోనాల వేడుకలు



- అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన ఈటల రాజేందర్
- మూసాపేట, జేఎన్‌టీయూలో ఆలయాల్లో దర్శనం
- తెలంగాణ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు
- ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష

2

## కట్ట మైసమ్మ ఆలయంలో... కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు



- సికింద్రాబాద్‌లో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు
- అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- తెలంగాణ ప్రజల ఆరోగ్యం, సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు
- భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్న కిషన్‌రెడ్డి

2

## కేసీఆర్‌కు అడుగడుగునా ఘన స్వాగతం



- నర్సంపేటకు వెళ్తున్న బీఆర్ఎస్ అధినేత
- దారి పొడవునా నాయకులు, కార్యకర్తల అభివాదం
- 'జై తెలంగాణ.. జై కేసీఆర్' నినాదాలతో హోరెత్తిన కూడళ్లు
- పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ

2

## గిరిజనుల అభివృద్ధితోనే సమగ్ర ప్రగతి



- ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అనిత శుభాకాంక్షలు
- గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత
- విద్య, ఉపాధి, మౌలిక వసతులకు ప్రాధాన్యం
- ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు పిలుపు

2

## పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అండ



- నల్లబెల్లిలో పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కేసీఆర్
- భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న బీఆర్ఎస్ అధినేత
- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత
- పిల్లల భవిష్యత్తుకు పార్టీ అండగా ఉంటుందని హామీ

3

## బ్రెజిల్‌లో ఘోర హెలికాప్టర్ ప్రమాదం



- దట్టమైన అడవిలో కుప్పకూలిన హెలికాప్టర్
- పైలట్ సహా నలుగురు దుర్మరణం
- మృతుల్లో ముగ్గురు కొలంబియా మహిళలు
- ప్రమాదాలపై భద్రతా చర్యలు చేపట్టాలని మేయర్ విజ్ఞప్తి

2

## క్విట్ ఇండియా ఉద్యమ వీరులకు ఘన నివాళి




- భారత్ జోడో భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం
- మహాత్మా గాంధీ 'చేయండి లేదా చావండి' పిలుపును స్మరించిన సీఎం డీకే శివకుమార్
- బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల త్యాగాలకు నివాళి
- కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతల పాల్గొనడం

బెంగళూరు, ఆగస్టు 9 (మనప్రజాప్రతినిధి): క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా బెంగళూరులోని భారత్ జోడో భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కార్యక్రమంలో పాల్గొని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ

2

## కూకట్‌పల్లిలో ఘనంగా బోనాల వేడుకలు



మెదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగస్టు 9 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించే ఆషాఢమాస బోనాల వేడుకలు మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గంలో వైభవంగా కొనసాగుతున్నాయి. పండుగ సందర్భంగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మూసాపేటలోని శ్రీశ్రీ చిత్రారమ్మ తల్లి ఆలయంతో పాటు జేఎన్‌టీయూ వద్ద ఉన్న అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకున్న ఈటల రాజేందర్ తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రత్యేక గుర్తింపును కలిగి ఉందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఆషాఢమాసంలో అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయమని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బోనాల వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగుతున్నాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అమ్మవారి దర్శనాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. పండుగ నేపథ్యంలో ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఈటల రాజేందర్, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావుతో పాటు స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. భక్తులు సంప్రదాయబద్ధంగా అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తూ పండుగను ఘనంగా నిర్వహించారు.

## కట్ట మైసమ్మ ఆలయంలో...కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు



మెదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగస్టు 9 (మనప్రజాప్రతినిధి): సికింద్రాబాద్ పద్మారావునగర్ సమీపంలోని కట్ట మైసమ్మ ఆలయంలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల పర్వదినం సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయన కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల ఆరోగ్యం, సుఖసంతోషాలు, శ్రేయస్సు, సమృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించినట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులతో కలిసి కిషన్‌రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకుని భక్తులతో పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రత్యేక ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవార్లకు భక్తులు బోనాలు సమర్పిస్తూ తరతరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.కట్ట మైసమ్మ ఆలయంలో బోనాల సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ప్రజలందరికీ కిషన్‌రెడ్డి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు.

## గిరిజనుల అభివృద్ధితోనే సమగ్ర ప్రగతి



మెదటి పేజీ తరువాయి

అమరావతి, ఆగస్టు 9 (మనప్రజాప్రతినిధి): ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గిరిజన సమాజానికి మంత్రి వంగలపూడి అనిత హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతితో మమేకమై తరతరాలుగా తమ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, జీవన విలువలను కాపాడుకుంటున్న గిరిజన సమాజం రాష్ట్రానికి అమూల్యమైన సాంస్కృతిక సంపద అని పేర్కొన్నారు. గిరిజన సమాజం ఆచారాలు, సంప్రదాయాలు, కళలు, జీవన విధానం దేశ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రత్యేక గుర్తింపునిస్తాయని అనిత అన్నారు. ప్రకృతిని పరిరక్షిస్తూ జీవిస్తున్న గిరిజనుల జీవన విధానం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా అవకాశాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని అనిత తెలిపారు. యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధికి అవసరమైన శిక్షణ అందించాలని పేర్కొన్నారు.అలాగే గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్తు, వైద్యం వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని మంత్రి అన్నారు. అభివృద్ధి ఫలాలు గిరిజన కుటుంబాలకు సమానంగా అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజనుల అభివృద్ధి లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదని అనిత స్పష్టం చేశారు. వారి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ విద్య, ఉపాధి, సంక్షేమం, మౌలిక వసతుల పరంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు

## బ్రెజిల్‌లో ఘోర హెలికాప్టర్ ప్రమాదం



మెదటి పేజీ తరువాయి

రియో డి జనీరో, ఆగస్టు 9 (మనప్రజాప్రతినిధి): బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకుంది. ఆల్టో డా బోవా విస్టాలోని విస్టా చినేసా ప్రాంతంలో దట్టమైన అటవీ ప్రాంతంలో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో పైలట్‌తో పాటు నలుగురు మృతి చెందినట్లు అగ్నిమాపక సిబ్బంది ధ్రువీకరించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. దట్టమైన అడవిలో కూలిపోయిన హెలికాప్టర్ శిథిలాలను గుర్తించారు. విమానం కుప్పకూలిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి.మృతుల్లో పైలట్‌తో పాటు ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కొలంబియా మహిళలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. సాంకేతిక లోపమా, వాతావరణ పరిస్థితుల ప్రభావమా లేదా ఇతర కారణాలా అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై రియో డి జనీరో మేయర్ ఎడ్వర్డో కావలియర్ స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నగర పరిధిలో హెలికాప్టర్ల రాకపోకలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో

## మరుగున పడుతున్న చేతివృత్తులు



మెదటి పేజీ తరువాయి

కావు. అవి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళాత్మకతకు ప్రతీకలు. తరతరాలుగా సంక్రమించిన నైపుణ్యం, సృజనాత్మకత, స్థానిక ప్రత్యేకత ఈ వృత్తుల్లో ప్రతిఫలిస్తాయి. ఒక వృత్తి కనుమరుగైతే కేవలం ఉపాధి అవకాశమే కాదు, దానితో ముడిపడిన సాంస్కృతిక వారసత్వం కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. అందువల్ల చేతివృత్తుల పరిరక్షణను సంస్కృతి సంరక్షణలో భాగంగా చూడాల్సిన అవసరం ఉంది. నేటి యువతలో సంప్రదాయ వృత్తుల పట్ల ఆసక్తి తగ్గిపోవడం మరో ప్రధాన సమస్య. తగిన ఆదాయం లేకపోవడం, సామాజిక గుర్తింపు తగ్గిపోవడం, ఆధునిక ఉద్యోగాల ఆకర్షణ వంటి కారణాలతో యువత ఇతర రంగాల వైపు మొగ్గు చూపుతోంది. దీంతో అనేక కళలు వారసులను కోల్పోతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో కొన్ని చేతివృత్తులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రభుత్వాలు ఈ రంగాల అభివృద్ధికి పలు పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటి ఫలితాలు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు. రుణ సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ అవకాశాలు, ప్రదర్శనలు వంటి చర్యలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. చేతివృత్తుల ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్‌ను కల్పించడంతో పాటు ఆధునిక అవసరాలకు అనుగుణంగా కొత్త రూపకల్పనలను ప్రోత్సహించాలి. అప్పుడు మాత్రమే ఈ రంగాలు పోటీలో నిలదొక్కుకోగలవు. డిజిటల్ యుగంలో చేతివృత్తులకు కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. అంతర్జాల వేదికల ద్వారా దేశ విదేశాల్లోని వినియోగదారులను చేరుకునే అవకాశం ఉంది. సామాజిక మాధ్యమాలు, వాణిజ్య వేదికలను సమర్థంగా వినియోగించగలిగితే సంప్రదాయ కళలకు కొత్త మార్కెట్లు లభించవచ్చు. ఇందుకు అవసరమైన శిక్షణ, సాంకేతిక సహకారాన్ని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అందించాల్సిన అవసరం ఉంది.ప్రజలు కూడా చేతివృత్తుల పరిరక్షణలో తమ వంతు బాధ్యతను గుర్తించాలి. స్థానిక కళాకారులు తయారుచేసే వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా వారికి ఆర్థిక బలం చేకూరుతుంది. పండుగలు, శుభకార్యాలు, గృహావసరాల కోసం స్థానిక ఉత్పత్తులను ప్రాధాన్యంగా ఎంచుకోవడం చేతివృత్తులకు ఊతమిస్తుంది. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం పెరిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుంది. మరుగున పడుతున్న చేతివృత్తులను కాపాడుకోవడం కాలానుగుణ అవసరంగా మారింది. ఇవి కేవలం కొన్ని కుటుంబాల జీవనాధారం మాత్రమే కాదు, దేశ సాంస్కృతిక సంపదకు జీవం పోసే కళలు. ప్రభుత్వం, సమాజం, వినియోగదారులు, యువత కలిసి కృషి చేసినప్పుడే ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించగలం. చేతివృత్తులు బతికితేనే గ్రామీణ సంస్కృతి బతుకుతుంది. వాటి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన సమయం ఆసన్నమైంది.

## కేసీఆర్‌కు అడుగడుగునా ఘన స్వాగతం



మెదటి పేజీ తరువాయి

వరంగల్, ఆగస్టు 9 (మనప్రజాప్రతినిధి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆదివారం వరంగల్ జిల్లా పర్యటనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించింది. తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు కేసీఆర్ నర్సంపేటకు రోడ్డు మార్గంలో బయలుదేరారు. కేసీఆర్ ప్రయాణిస్తున్న మార్గంలో పలు గ్రామాలు, పట్టణాల కూడళ్ల వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. తమ అభిమాన నాయకుడి రాక కోసం రహదారుల వెంట వేచి ఉన్నారు. పలు ప్రాంతాల్లో కేసీఆర్‌కు అభివాదం చేస్తూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. 'జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ నినాదాలతో రహదారులు మార్మోగాయి. కేసీఆర్‌కు స్వాగతం పలికేందుకు స్థానిక నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు కేసీఆర్ నర్సంపేటకు వెళ్తున్నారు. సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలను తెలుసుకోనున్నారు. కేసీఆర్ పర్యటన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ల వద్ద అభిమానులు పెద్ద సంఖ్యలో చేరడంతో రహదారుల వెంట సందడి నెలకొంది. కాగా కేసీఆర్ నర్సంపేట పర్యటనకు సంబంధించిన సమాచారంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేసీఆర్‌కు స్వాగతం పలికేందుకు మార్గమధ్యంలోని పలు ప్రాంతాల్లో ఎదురుచూస్తూ నినాదాలు చేశారు.

## క్విట్ ఇండియా ఉద్యమ వీరులకు ఘన నివాళి



మెదటి పేజీ తరువాయి

బెంగళూరు, ఆగస్టు 9 (మనప్రజాప్రతినిధి): క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా బెంగళూరులోని భారత్ జోడో భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కార్యక్రమంలో పాల్గొని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన యోధులకు ఘనంగా నివాళులర్పించారు. మహాత్మా గాంధీ ఇచ్చిన 'చేయండి లేదా చావండి' పిలుపుతో దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష మరింత బలపడిందని డీకే శివకుమార్ గుర్తుచేశారు. బ్రిటిష్ సామ్రాజ్య పాలనలో కొనసాగిన అణచివేత, దురాగతాలకు ముగింపు పలకాలని క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారని తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బ్రిటిష్ పాలకులపై పోరులో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా దేశం కోసం నిలబడిన వారి ధైర్యసాహసాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక ఘట్టంగా నిలిచిందని డీకే శివకుమార్ అన్నారు. మహాత్మా గాంధీ పిలుపుతో ప్రజలు పెద్ద సంఖ్యలో ఉద్యమంలో భాగస్వాములయ్యారని, స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేపీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్‌తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ పదాధికారులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం సాధించడంలో వారి పాత్రను ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశభక్తి, పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడంతో పాటు స్వాతంత్ర్య పోరాట చరిత్రను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అండ

వరంగల్, ఆగస్టు 9 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ఉద్యమ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం నల్లబెల్లిలో పరామర్శించారు. పెద్ది స్వగృహానికి చేరుకున్న కేసీఆర్ ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పరామర్శ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి సేవలను స్మరించుకుంటూ కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సమయంలో కంటతడి పెట్టుకున్నారు. పెద్ది మరణం పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ది కుటుంబానికి రూ. 2. 25 కోట్ల ఆర్థిక సాయం అందజేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ. 1 కోటి చొప్పున మొత్తం రూ. 2 కోట్లు కేటాయించగా, ఆయన తల్లి అమృతమ్మ సంక్షేమం కోసం రూ. 25 లక్షలను ఆమె పేరుతో బ్యాంకులో జమ చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. పెద్ది పిల్లల చదువు, భవిష్యత్తు, కుటుంబ సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కేసీఆర్ హామీ ఇచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ అనంతరం జిల్లా పార్టీ నాయకులతో సమావేశమై కుటుంబానికి అందించాల్సిన ఇతర సహాయ కార్యక్రమాలపై కూడా నిర్ణయాలు తీసుకుంటామని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని పేర్కొన్నాయి. కేసీఆర్ నల్లబెల్లి పర్యటన సందర్భంగా దారిపొడవునా బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చి స్వాగతం పలికాయి. పలుచోట్ల కాన్వాయ్‌ను ఆపి కార్యకర్తలను పలకరించిన కేసీఆర్ వారికి ధైర్యం చెప్పారు. జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో నల్లబెల్లి ప్రాంతం మార్మోగింది.




# సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన... కేసిఎల్ పిఏసిఎస్ చైర్మన్ భీంరెడ్డి

దోమ, ప్రజా ప్రతినిధి, (ఆగష్టు 9) :దోమ మండల పరిధిలోని గొడుగొనిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ దశరథ్ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కేసిఎల్ పిఏసిఎస్ చైర్మన్ భీంరెడ్డి ఆదివారం ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# విల్లా ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

దోమ, ప్రజా ప్రతినిధి, (ఆగష్టు 9):దోమ మండల పరిధిలోని దిర్సంపల్లిలో ఆదివారం గొట్ల చెల్క తండా కవిత చందర్ మరిది పెంట్యా నాయక్ రాయల్ చాయ్ విల్లా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో కలుషిత ఆహారం,త్రాగు నీరు వినియోగించడం ద్వారా ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని, మా నిర్వహణలో ప్రజలు ఎల్ల వేళలా ఆయురారోగ్యాలతో ఉండాలానే ఉద్యేశ్యంతో ఈ విల్లాను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దోమ మండల అధ్యక్షులు శాంత్ కుమార్,పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, నాయకులు బంగ్లా యాదయ్య గౌడ్,దోమ సర్పంచ్ శివకుమార్ రెడ్డి,వెంకట్ రాములు,మండల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందించిన కొండాయపల్లి పాలకవర్గం

దోమ, ప్రజాప్రతినిధి, (ఆగష్టు 9):దోమ మండల పరిధిలోని కొండాయపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కె.అనంతమ్మ అనారోగ్యంతో శనివారం మరణించినారు. విషయం తెలుసుకున్న కొండాయపల్లి పాలకవర్గం గ్రామ సర్పంచ్ నెత్తి ఆనంద వెంకటయ్య ఆధ్వర్యంలో కుటుంబాన్ని ఓదారుస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పెద్ద కుమారుడు కే.భాస్కర్ రెడ్డి కి భరోసా కల్పిస్తూ తక్షణ అవసరాల నిమిత్తం ఐదు వేయిల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు నిమ్మలి ఆశమ్మ, మొగులయ్య, పి.పూజ రాములు,సాలిగేరి నరేష్,ఆనంద్ గౌడ్, సంపల్లి అనంతయ్య, బల్ల బాలకృష్ణ యాదవ్, నిమ్మలి అనిల్ కుమార్, నెత్తి అనంతయ్య, కావలి అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మెలనం

నేరేడుచర్ల (మన ప్రజా ప్రతి నిధి దినపత్రిక )తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం నేరేడుచర్ల మండల కేంద్రంలో నిర్వహించగా నియోజకవర్గ పరిధిలోని చింతలపాలెం మేళ్లచెరువు మఠంపల్లి హుజూర్ నగర్ గరిడేపల్లి నేరేడుచర్ల పాలకవీడు మండలాల పార్టీ సీనియర్ కార్యకర్తలు హాజరు కాగా కార్యకర్తలకు పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు గారూ నెల్లూరు దుర్గా ప్రసాద్ గార్లు ఫోన్ ద్వారా సందేశం ఇస్తూ పార్టీ అధికారంలో లేకున్నా ఇన్నాళ్లు అభిమానంతో జెండా మోస్తూ కాపాడుతున్న మీ అందరి వల్లనే పార్టీ మనుగడలో ఉందని తెలుగుదేశం పార్టీని బదనాం చేసి కొందరు పబ్బం గడుపుకున్నారని రాబోయే రోజుల్లో టీడీపీ పార్టీ కలిసి వచ్చే పార్టీలతో కూటమి ఏర్పాటు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామని కష్టకాలంలో పని చేసిన మీ లాంటి వారికి తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని తెలిపారు. ఇట్టి సమావేశ సభాధ్యక్షులుగా పొనుగోటి జంగారావు వహించగా మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ నేడు ఏర్పాటు చేసిన ఈ సమావేశం రాష్ట్ర పార్టీ సూచనల మేరకే జరుపుకుంటున్నామని త్వరలోనే అన్ని గ్రామాల మండల కమిటీలను ప్రకటిస్తామని పార్టీ ఆదేశించే ప్రతి పిలుపునకు సిద్ధంగా ఉండాలని చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు దృష్టి పెట్టారని టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల ప్రభుత్వాలు పనితీరు పట్ల ప్రజల విశ్వాసం కోల్పోయారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తరహాలో తెలంగాణలో కూడా రాబోయేది కూటమి ప్రభుత్వమేనని పార్టీ కార్యకర్తలను అందుకే చైతన్య పరుస్తున్నారని తెలిపారు. ఇట్టి సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని నాయకులు షేక్ అలీ నేలపట్ల అంజయ్య గౌడ్ పాతకోటి లింగారెడ్డి బొమ్మకంటి బ్రహ్మయ్య రావి రాల లింగయ్య తిరుమలగిరి గోవింద మహిళా నాయకురాలు గోళ్ళ వరలక్ష్మి తిరుమల గిరి తిరుమలి పుల్లయ్య చౌదరి చందమల్ల వెంకన్న పచ్చిపాల వెంకన్న యాదవ్ దశరథ చౌదరి ఈశ్వర్ యడవల్లి వెంకటకృష్ణ కర్నె నాగిరెడ్డి యల్లభోయిన వెంకన్న యాదవ్ అమరబోయిన మల్లయ్య షేక్ డాక్టర్ యాదవ్ సీతారాం రెడ్డి సామ సైదులు నాగేష్ యడవల్లి సైదులు కాడెబోయిన వెంకన్న యాదవ్ పగిడి జానకిరామ్ తదితర నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.



# స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

నేరేడుచర్ల ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరగదున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో ప్రజాసంఘాల సమావేశంలో మాట్లాడుతూ.... నాడు స్వాతంత్ర సమరంలో 1942లో క్విట్ ఇండియా ఉద్యమ నినాదం బ్రిటీష్ పాలకులను దేశాన్ని వదిలి పోవాలని పోరాడి దేశ స్వాతంత్రాన్ని సాధించినట్లుగా కార్పొరేట్ సంస్థలని భారత వ్యవసాయ రంగం నుండి వైదొలగాలని ఎస్ కే యం ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10 న జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు వ్యవసాయ రంగంపై కార్పొరేట్ సంస్థల స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రైతు కార్మిక ప్రజలకు వ్యతిరేకంగా సూక్ష్మ చిన్న మధ్యతరహా వ్యాపార సంస్థలకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న విధానాల వల్ల దేశంలో పేదరికం అసమానతలు దారుణంగా పెరిగిపోయాయని వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ జరిగిన సుదీర్ఘ పోరాటంతో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న దేశ రైతాశీగానికి 11 హామీలను రాతపూర్వకంగా ప్రధానమంత్రి మోడీ హామీ ఇచ్చారని కానీ అందులో ఏ ఒక్కటి అమలు జరగటం లేదని ముఖ్యంగా పండించిన పంటకు స్వామీ నాదన్ కమిటీ సిఫారసు మేరకు సి 2ప్లస్ 50% రైతులకు చెల్లించాల్సి ఉండగా ఆ హామీని తుంగలో తొక్కారని ఈ దేశ సంపదలు పెంచడానికి రెండు ప్రధాన ఉత్పత్తి రంగాల్లో ఆరు గాలం శ్రమిస్తున్న రైతుల,కార్మికుల, వ్యవసాయ కార్మికుల జీవించే హక్కును కాపాడుకోవడానికి రైతు రక్షణకు వ్యవసాయ అభివృద్ధికి పంటల మద్దతు ధరల గ్యారెంటీకి చట్టం చేయాలని రుణమాఫీ చట్టం చేయాలని పంటల భీమ అమలు చేయాలని లేబర్ కోడ్ లను రద్దు చేయాలని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10 న సూర్యాపేటలో జరిగే జైలు భరో కార్యక్రమంలో క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో విజయవంతం చేయడానికి వేల సంఖ్యలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు గీతా పరివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటీయూసీ ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్ సిపిఐ సీనియర్ నాయకులు బెల్లంకొండ గోవింద గౌడ్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్ పాల్గొన్నారు



# కొడుకుపై గొడ్డలితో తండ్రి ఘాతాతుకం

## తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో బాధితుడు

## నిందితుడి అరెస్ట్...




మనప్రజాప్రతినిధి/ రాజన్నసిరిసిల్ల ఆగష్టు,09:రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కపేట గ్రామంలో షాకింగ్ సంఘటన చోటుచేసుకుంది. ఏ పనీ చేయకుండా నిత్యం వేధిస్తున్నాడనే కోపంతో ఒక తండ్రి తన సొంత కొడుకునే గొడ్డలితో నరికి చంపేందుకు యత్నించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మల్కపేట గ్రామానికి చెందిన గుడిపేట రాఘవులు (అలియాస్ రాఘవరెడ్డి) కొడుకు గుడిపేట రాజేందర్ ఏ పనీ చేయకుండా తిరుగుతూ, తండ్రిని శారీరకంగా వేధిస్తూ, అప్పుల విషయంలో గొడవలకు దిగేవాడు. ఈ క్రమంలోనే ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం ఇంట్లో ఫ్యాన్ విషయంలో తండ్రితో గొడవపడి, ఆయనపై దాడి చేశాడు. బాధితుడైన తండ్రి రాఘవరెడ్డి.. "వీడు బ్రతికి ఉంటే తనను ఏదో ఒకరోజు చంపేస్తాడని" మనస్తాపం చెందాడు. అదే రోజు సాయంత్రం 5:00 నుండి 6:00 గంటల మధ్య గాఢ నిద్రలో ఉన్న కొడుకు రాజేందర్‌పై గొడ్డలితో తల, ముఖంపై తీవ్రంగా నరికాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన రాజేందర్‌ను వెంటనే వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టిన చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రవీందర్, నిందితుడు రాఘవరెడ్డిని ఆగస్టు 9న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసును వేగంగా విచారించిన కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డితో పాటు స్టేషన్ సిబ్బందిని ఈ సందర్భంగా సీఐ రవీందర్ అభినందించారు.


# పలారం బండి కార్యక్రమంలో పాల్గొన్న... ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్: ఈసీఐఎల్‌లో బోనాల పండుగ సందర్భంగా బీజేపీ నేత రజినీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పలారం బండి కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పురస్కరించుకుని ఈసీఐఎల్ ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు

# కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు మృతి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఆగస్టు 9/సూరెడ్డి ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలారి హనుమంతు మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ లో మంచి నాయకున్ని కోల్పోయామని పార్టీకితాను చేసిన మంచి సేవలు గురించి అంతటి మంచి నాయకు నీ కోల్పోవడం బాధాకరమని కొనియాడారు .ఆయన లేని లోటు చేదు జ్ఞాపకంగా మిగిలిందని గ్రామ సర్పంచ్ కొనియాడారు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం నాడు తుది శ్వాస విడిచారు గ్రామ సర్పంచ్ హనుమంతు కుటుంబాన్ని పరామర్శించారు.



# ఘనంగా బోనాల పండుగ...


మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగష్టు 09: చేగుంట పట్టణ కేంద్రం లో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా బోనాలను అందంగా అలంకరించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవే...

## ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పోతున్న ఆర్టీసీ బస్సులు స్పందించని ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పట్టించుకోని ఆర్టీసీ డిపో మేనేజర్లు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అల్లాదుర్గ్ ఆగస్టు 9//మెదక్ అల్లాదుర్గం నేషనల్ హైవే బ్రిడ్జ్ లపై బస్సులు వెళు న్నప్పటికీ ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే ఆర్టీసీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు ప్రజలు అల్లాదుర్గ్ మండలానికి పలు పనుల మీద వస్తుంటారు. అలాగే మండల కేంద్రమైన అల్లాదుర్గ్ మండలం పరిధిలోని చుట్టుపక్కల గ్రామస్తులు ఇతర దూర ప్రాంతాలకు నిత్యం ప్రయాణిస్తూ వస్తుంటారు. తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ఏర్పాటు చేసిన తర్వాత మహిళ ప్రయాణికుల ఆదరణ తిరగడంతో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు, వివిధ పనుల నిమిత్తం అల్లాదుర్గం ఐబి చౌరస్తా నుండి వివిధ మండలాల నుండి నిత్యం వందలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ చౌరస్తాలో హైదరాబాద్ 2 యాదగిరిగుట్ట, బాన్సువాడ డిపోలో కు చెందిన ఆర్టీసీ బస్సులు అల్లాదుర్గం సర్వీస్ రోడ్డు నుండి వెళ్లకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి పైనుండి బస్సులు వెళ్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులు నడుపుతుండడంతో ఈ పథకాన్ని మహిళలు ఉపయోగించుకుంటున్నారు. ఐబి చౌరస్తా నుండి వట్టిపల్లి, రేగొడ్, తో పాటు అల్లాదుర్గం మండలం నుండి ఆయా గ్రామాల ప్రజలు ఈ చౌరస్తా నుండి ప్రయాణిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఐబి చౌరస్తాలో



బస్సులు ఫ్లైఓవర్ నుండి వెళ్తుండడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడవలసి వస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించకపోవడం గమన అర్థం ఆర్టీసీ ఎండి స్పందించి ఫ్లైఓవర్ నుండి వెళ్లకుండా ఐబి చౌరస్తా సర్వీస్ రోడ్ల నుండి వెళ్లేలా చూడాలని చూడాలని ఆయా మండలాల ప్రయాణికులు కోరుతున్నారు.

# బోనాల జాతర లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్: మల్కాజ్గిరి నగరపాలక సంస్థ కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ లోనీ దేవేందర్ కాలనీలో వడ్డెరసంఘం కమిటీ మరియు ఆ సంఘం అధ్యక్షుడు వల్లెపు మల్లేష్ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా ఆదివారం రోజున నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రజలుఅందరూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ తొలి మాజీ మేయర్ మేకల కావ్య,మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త,కాంగ్రెస్ పార్టీ చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు శాంతి కోటేష్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్,బీసీ జేఏసీ అధ్యక్షులు మారోజు సోమాచారి,బిఆర్ఎస్ నాయకులు రాజశేఖర్, జిట్టా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి లావణ్య సతీష్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సాయి,వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద వికలాంగుడి కుటుంబానికి అండగా నిలిచిన నాయకులు



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :జవహర్‌నగర్ 10వ డివిజన్‌కు చెందిన పేద వికలాంగుడు సమ్మయ్య కుటుంబానికి పలువురు నాయకులు అండగా నిలిచారు. స్పైనల్ కార్డ్ ఇంజురీ, బ్రెయిన్ ట్యూమర్‌తో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సమ్మయ్య గతవారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించనున్న దశదిన కార్యక్రమానికి అవసరమైన సామగ్రిని అందజేశారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ పలువురు దృష్టికి తీసుకువచ్చి తన వంతు సహాయంగా ఈ కార్యక్రమానికి సహకరించాలి అని అనడంతో శివ కష్ణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు,వికలాంగుల సంఘాల ప్రతినిధులు తమ వంతు సహకారం ముందుకు వచ్చి అందించారు. జవహర్ నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్తడి సాయి,వికారాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మాయ బ్రహ్మ నరసింహ, సీనియర్ నాయకులు నాగులు ముదిరాజ్, సీనియర్ వికలాంగుల నాయకులు టైగర్ నరసింహ,ఎంపీ.ఆర్.డి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గంగిరెడ్డి,ఎంపీ.ఆర్.డి సీనియర్ వికలాంగుల నాయకులు ధనరాజ్, రాజేందర్,నర్సింగరావు, అప్పారావు,రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగుల సతీష్, సీనియర్ జర్నలిస్ట్ గంగాధర్ చారి, బలగం టీవీ సీఈవో చింతల విజయ్ కుమార్, జినుక రఘు,తదితరులు పాల్గొన్నారు. వారి కుటుంబానికి వంట సామాగ్రి అందించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని కొండల్ ముదిరాజ్ మాట్లాడుతూ సమ్మయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి దృష్టికి కుటుంబ పరిస్థితిని తీసుకెళ్లి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని,అలాగే సమ్మయ్య కుమార్తెల చదువుకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మెరుగు శివకృష్ణ అన్నారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హౌసింగ్ బోర్డ్ కాలనీ డివిజన్‌లోని పలు ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. బోనాలు కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి,భక్తి విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోతరాజుల వీరత్వం, డప్పుల దరువులు, అమ్మవారి ఘటాల ఊరేగింపులు, ఆడపడుచుల భక్తిశ్రద్ధలు తెలంగాణ జీవన సంస్కృతికి సజీవ రూపాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా మన సంస్కృతి,భాష, యాస, పండుగలు ప్రజలను ఏకం చేసిన శక్తిగా నిలిచాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులను కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచులందరికీ, ప్రజలందరికీ బోనాల పండుగ ఆరోగ్యం, ఆనందం,ఐశ్వర్యం, సుఖసంతోషాలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఆర్.పి.ఎస్ ఉద్యమ నాయకుడు సంద్రు నాగరాజు గుండెపోటుతో హఠాన్ మరణం

మనప్రజాప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 9: మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాశీకు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారుఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వారి కుటుంబశీకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబనభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు



# భీంరావును పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 09,: అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంపల్లి భీంరావు ఇటీవల కాలుకు వెరికోస్ వెయిన్స్‌కు శస్త్రచికిత్స చేయించుకొని ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, బేగంపేట సర్పంచ్ అనబోయిన చంద్రశేఖర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కూతురు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరి ప్రదీప్ రెడ్డి, పోతారం ముత్యాలు, తిప్పనపోయిన స్వామి పాల్గొన్నారు.



# మెదక్ పట్టణంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి(గిరిజన) దినోత్సవ కార్యక్రమం

మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 09: మెదక్ పట్టణంలోనీ ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో "ప్రపంచ ఆదివాసి (గిరిజన) దినోత్సవాన్ని" లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్,గిరిజన సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్,లు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9 నాడు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం ను జరుపుకోవాలని 1994 లో తెలిపింది,ఆదివాసి హక్కులు, విద్య,ఆరోగ్యం,సహజ వనరులపై వారికున్న హక్కు,భాష, సంస్కృతి సాంప్రదాయాలు,ఉద్యోగం ఉపాధి, సామాజిక, ఆర్థిక,రాజకీయ సమానత్వం ఉండాలని ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి గుర్తింపుతో ఆదివాసులను గుర్తించడం జరిగింది.ప్రపంచ దేశాలలో ఆదివాసులు 90 దేశాలలో నివసిస్తున్నారు భారతదేశంలో ఆదివాసి 705 తెగలు జాతుల సమూహాలుగా ఉన్నారు, ప్రాంతాలవారీగా ఆదివాసులను వేరే వేరే పేర్లతో పిలవడం జరుగుతుంది తెలుగు రాష్ట్రాలలో కోయ,గోండు,చెంచులు, యానాదులు,నాయక్ పోడు,



కొండారెడ్డి,ఎరుకుల,సుగాలి లంబాడ మొదలగు పేర్లతో పిలుస్తారు.స్వతంత్రం వచ్చి గత 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీని గూడాలలో,తండాలలో సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయి ఆదివాసులకు రక్షణగా ఉన్న పేసా చట్టాన్ని,ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న జీవో నెంబర్ 3 రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మూర్తి ,గిరిజన నాయకులు రఘు నాయక్,సురేష్ నాయక్, గణేష్ నాయక్, సుధాకర్ నాయక్, శ్రీకాంత్ నాయక్, వినోద్

# ఘనంగా యూత్ కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్ మరియు మేడ్చల్ నియెదీజకవర్గ యూత్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్ జవహర్ నగర్ అం బేద్కర్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్లు, ఫలహారాలు అందజేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారు



మాట్లాడుతూ. యువతను రాజకీయాల్లోభాగస్వామ్యం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. యువతే దేశ భవిష్యత్తు అని, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం, అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రపూర్ కాలని డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్త, సీనియర్ నాయకులు కోటేష్ గౌడ్,బల్లి శ్రీనివాస్, మాట్ల శ్రీనివాస్,రాజు యాదవ్, బుజ్జి, భాస్కర్, బాలకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్, సోమేశ్వర, సాయికృష్ణ, మహేందర్, బాబు, శివ, కార్తీక్, శ్రీకాంత్, బిట్టు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి తండ్రుల మృతితో అనాధలైన పిల్లలు

## అమ్మ నాన్న లేరు బతికేదెలా....

మనప్రజాప్రతినిధి// తిరుమలగిరి :కూలీ నాలీ చేసుకుంటే తప్ప డొక్కాడని పరిస్థితి. ఉండేందుకు సరైన ఇల్లు కూడా లేని పరిస్థితి. అయితే ఆ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది. అనారోగ్యంతో ఐదు సంవత్సరాల కింద తల్లి, లివర్ ఇన్ఫెక్షన్ గుండె సంబంధిత వ్యాధుల వలన ఇటువలె తండ్రి చనిపోవడంతో ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మారారు. సహృదయులు స్పందించి ఆదుకుంటే పిల్లల భవిష్యత్ బాగుపడుతుందని బంధువులు, గ్రామస్థులు కోరుతున్నారు. వివరాలకెళ్ళితే తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండల కేంద్రానికి చెందిన గుండ్ల లింగయ్య (40) గుండ్ల సరిత (35) దంపతులకు లిఖిత (15)నికిత (16)ఇద్దరు కుమార్తెలు ప్రస్తుతం ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నారు కుటుంబ ఆర్థిక పరిస్థితుల వలన చదువును మధ్యలో ఆపివేసి నానమ్మకు ఆసరాగా నిలిచిన అనాధ పిల్లలు భార్య చనిపోవడంతో అన్నీ తానై మొదటగా భార్య



చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మూడు సంవత్సరాల కిందట భార్య అనారోగ్యంతో చనిపోవడంతో. కుటుంబానికి అండగా నిలిచి ఇద్దరు కుమార్తెలను వృద్ధురాలైన తన తల్లిని పోషించడంతో ఆ భారం అంతా తండ్రి పై పడిందికూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చాడు. కూలీ చేస్తే వచ్చే డబ్బులతో కుటుంబం పూట గడవడం కూడా కష్టంగా మారింది. ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన తండ్రి తల్లి చనిపోయిన తర్వాత కూలీ పనులు చేసుకుంటూ పిల్లల ఆలనా పాలనా చూస్తున్న తండ్రి కూడా అనారోగ్యానికి గురై మూడు సంవత్సరాల క్రితం మరణించడంతో ఇద్దరు ఆడపిల్లలు పిల్లలు అనాథలుగా మారిపోయారు. తల్లిదండ్రులు ఇద్దరూ దూరం కావడం, సొంత ఇల్లు లేకపోవటం అంతా చిన్న పిల్లలు కావడంతో ఆ పిల్లల భవిష్యత్, పోషణ ప్రశ్నార్థకంగా మారిపోయిందినానమ్మ దిక్కు ఆ ఇద్దరు ఆడపిల్లలు చిన్న వయసులో ఉండగానే కొడుకు కోడలు అనారోగ్యం వలన మరణించడంతో గుండ్ల ఐలమ్మ 70 సంవత్సరాలు కూలి పనులు చేసుకుంటూ ఆ ఇద్దరు మనుమరాలని అన్ని తానై వారిని చదువిశీచుకుంటూ పెంచి పోషిస్తుంది విధి ఆడిన నాటకంలో అన్నీ కోలిపోయిన ఆ పిల్లలకు మళ్లీ ఆ కష్టంలోకే నెట్టివేసింది ఇటీవల నానమ్మ కాలుకు తీవ్ర గాయం కావడంతో ఇరుగుపొరుగు వారి దగ్గర లక్ష రూపాయలు అప్పు చేసి ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పిచ్చి బాగు చేశారు ఆ అప్పు తీర్చుటకై చదువు మధ్యలోనే ఆపివేసి కూలీనాలు చేసుకుంటూ నానమ్మకు ఆసరాగా నిలిచారు కనీసం నివసిస్తున్న ఇల్లు కూడా సరిగ్గా లేక ఇల్లు వర్షాకాలానికి కురుస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రస్తుతం నానమ్మ మంచానికే పరిమితం

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన దైద నాగరాజును పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ ఆంగోతు హతిరామ్ నాయక్

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 9 మిర్యాలగూడ పట్టణంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి స్థానిక వర్షిత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దైద నాగరాజు గని దామరచర్ల మాజీ జెడ్పీటీసీ ఆంగోతు హతిరామ్ నాయక్ పరామర్శించారు ఆసుపత్రికి వెళ్లిన ఆయన నాగరాజు ఆరోగ్య పరిస్థితిని అందిస్తున్న వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు బాధితునికి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు



# యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మన ప్రజాప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 9: యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ నందు మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు షేక్ హాజరుద్దీన్ యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు యువతకు విద్య ఉపాధి నైపుణ్యాభివృద్ధి సామాజిక సేవా రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారుయూత్ కాంగ్రెస్ కార్యకర్తలు





ఐకమత్యంతో ప్రజా సమస్యలపై పోరాడుతూ యువత ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ నూకల వేణుగోపాల్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ లు మోయిజ్ కోడిరెక్క ఇంద్ర కుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పింఛన్లకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలి

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్: ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను ఉపేందర్...హుజుర్ నగర్ : తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు మరియు మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గారి సహకారంతో ప్రగతి పనులు చేపట్టినట్లు గోవిందాపురం ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ కోళ్ల ఉదయభాను ఉపేందర్లి లిలిగారు అన్నారు. ఆదివారం పట్టణంలోని గోవిందాపురంలో మిడిల్ పోల్స్ పనులు ప్రారంభించారు ఈ సందర్భంగాఉదయభాను ఉపేందర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతన పింఛన్లు మంజూరు చేస్తుందని అర్హత కలిగిన



వారందరూ మున్సిపాలిటీలో అందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా ప్రగతి పనులు చేపట్టామని వెల్లడించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లిసహకారంతో మరిన్ని ప్రగతి పనులు చేపడతామని తెలిపారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారుకార్యక్రమంలో పాశం కోటమ్మ, గొర్రె వీరబాబు, శైలజ, శశికళ, రామయ్య, వినోదు, దేవిశెట్టి నాగేశ్వరరావు, ప్రసన్న, పవన్ బాబు, విజయ్, రాములు, పాల్గొన్నారు.

# మేలగిరి పేటలో ఘనంగా బోనాల సంబరాలు

సదాశివపేట మండల రిపోర్టర్ ఆగష్టు 09 (మన ప్రజాప్రతినిధి):సదాశివపేట మండలం మిలిగిరి పేట గ్రామంలో ఆదివారం నాడు ఘనంగా బోనాల పండుగ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ దేవతలు అందరికీ గ్రామ ప్రజలందరూ బోనాలతో ఉత్సాహంగా జరుపుకోవడం జరిగింది ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా గ్రామదేవతలైన ఊరడమ్మ పోచమ్మకు గ్రామ ప్రజలు బోనాలతో మొక్కులు తీసుకోవడం జరిగింది తెలంగాణ ఆచారమైన ఈ పండుగ పోతురాజుల ఆటపాటలతో గ్రామ





పురవీధుల నుండి గ్రామ ప్రజలు ఉత్సాహంగా సంతోషంగా బోనాల పండుగను జరుపుకోవడం జరిగింది ఇందులో గ్రామంలోని పెద్దలు యువకులు మహిళలు అందరూ ఉత్సాహంగా బోనాల పండుగను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ షాబుద్దీన్ సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు అరూర్ సర్పంచ్ నాయికోటి మధు ఇబ్రహీంపూర్ సర్పంచ్ అశోక్ మరియు ఉప సర్పంచ్ యాదయ్య వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు

# వృద్ధురాలి హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:తిరుమలాయపాలేం పోలీస్ స్టేషన్ ఖమ్మంమీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో జులై 17 అర్ధరాత్రి వృద్ధురాలిని హత్య చేసి ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన కేసును కూసుమంచి సర్కిల్ పోలీసులు చాకచక్యంగా ఛేదించారని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన పిండిప్రోలు గ్రామానికి చెందిన ఐతన బోయిన ప్రశాంత్ (26), అదేవిదంగా అతనికి సహకరించిన బాలినిధర్మారం, మర్రిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన సరగండ్ల మహేష్ (20), లను ఆదివారం ఉదయం తిరుమలాయపాలెం రోడ్డులో పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు వివరాలు ప్రకారం... పిండిప్రోలు గ్రామంలో చికెన్ షాప్



నిర్వహిస్తున్న ఐతన బోయిన ప్రశాంత్ కు మద్యం సేవించడం, ఆన్లైన్ బెట్టింగ్ కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయని, తన చికెన్ షాప్ సమీపంలో నివసిస్తున్న వృద్ధ దంపతులను గమనిస్తూ... వృద్ధురాలు సుగుణ మెడలో బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించి వాటిని దోచుకోవాలని పథకం వేసుకున్నాడని తెలిపారు. ఈ క్రమంలో జులై 17 న అర్ధరాత్రి సమయంలో, వృద్ధురాలి ఇంటికి వెళ్లిన ప్రశాంత్ బంగారు ఆభరణాలు దోచుకునే ప్రయత్నం చేయగా ఆమె ప్రతిఘటించిందని, దీంతో తన వెంట తీసుకెళ్లిన ఇనుప రాడ్డుతో ఆమెపై దాడి చేసి హత్య చేసి, ఆమె మెడలో ఉన్న బంగారు చైన్, నల్లపూసల చైన్ సంబంధించిన బంగారు బిళ్లలను తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడని తెలిపారు. హత్య అనంతరం దొంగిలించిన బంగారు చైన్ ను తన వరుసకు బామ్మర్ది అయిన సరగండ్ల మహేష్ కు ఇచ్చి బ్యాంక్ లో పెట్టి డబ్బులు తెమ్మని చెప్పగా, మహేష్ ఆ బంగారు చైన్ ను తన పేరుతో ఖమ్మంలో ఒక బ్యాంక్ లో తనఖా పెట్టి రూ. 1,50,000/- రుణం పొందినట్లు పోలీస్ దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ ఆధ్వర్యంలో కె. జగదీష్,పి సంతోష్, జె. నాగరాజు, హరికృష్ణ ఎస్సై దివ్య తో ఏర్పాటు అయిన నాలుగు ప్రత్యేక బృందాలు సమన్వయంతో దర్యాప్తు చేపట్టి నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. అలాగే సిబ్బంది పూర్ణ చందర్ రావు, శ్రీలత, కిషన్, రాంబాబు, తొంట శ్రీనులను పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. నిందితుల నుండి బంగారు బిళ్లలు (ఏసులు)= 09,మొబైల్ ఫోన్ =02నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్, ద్విచక్ర వాహనంగోల్డ్ లోన్ సంబంధిత పత్రాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన సిబ్బందికి రివార్డు అందజేశారు.